క్లుప్తంగా

వ్యాక్సినేషన్ పరిశీలన

సంగం/కలిగిరి: సంగం మండలం దువ్వూరు, కలిగిరి మండలం జిర్రావారిపాళెం, వెలగపాడులో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్‌ను జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్‌వలి గురువారం పరిశీలించారు. సంగం, కలిగిరి పీహెచ్‌సీలను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

రోడ్డు పనుల నాణ్యత పరిశీలన

ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలోని ఏఎస్‌పేట క్రాస్ నుంచి హసనాపురం వరకు 18 కిలోమీటర్ల మేర చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను ఆర్‌అండ్‌బీ శాఖ క్వాలిటీ కంట్రోల్ అధికారులు గురువారం పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై రూ.9 కోట్ల తో చేపడుతున్న రోడ్డు పనుల నాణ్యతను ముస్తాపురం వద్ద క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ శివకుమార్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీ చేశారు.

బహుమతుల ప్రదానం



ఆత్మకూరు: గురుపూజోత్సవం సందర్భంగా ఎలైట్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. మొత్తం 12 జట్లు పాల్గొనగా, ఎస్ మస్తానయ్య, ఆర్ రామకృష్ణయ్య జట్టు ప్రథమ, ఏ వెంకటేశ్వర్‌రెడ్డి, సీవీరెడ్డి జట్టు ద్వితీయ, శివరామిరెడ్డి, మల్లికార్జున్ జట్టు తృతీయ, సుధాకర్, దశరథ జట్టు నాల్గోస్థానంలో నిలిచాయి. వారికి క్లబ్ నిర్వాహకులు ఉదయ్‌భాస్కర్, సుభాన్, కృష్ణ, రాజా, వెంకటరమణారెడ్డి, మస్తానయ్య గురువారం షీల్డులు అందజేశారు.

అవార్డు గ్రహీతకు అభినందనలు



కావలి: పట్టణంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలో జంతుశాస్త్ర విభాగాధిపతిగా పనిచేస్తున్న డా.ఎం సుశీలకు గ్లోబల్ మేనేజ్మెంట్ కౌన్సిల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రదానం చేసింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సుశీలకు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వీ శైలజ, కామర్స్ డిపార్ట్‌మెంట్ డీన్, విభాగాధిపతి ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాసరావు అవార్డును అందజేసి అభినందించారు.

సోమశిల ఎస్సైగా అనూష



సోమశిల: అనంతసాగరం మండలంలోని సోమశిల ప్రాజెక్ట్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా పీ అనూష గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు.

కారు బోల్తా

సీతారామపురం: బసినేనిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై గురువారం కారు అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికుల కథనం మేరకు.. మర్రిపాడు మండలం ఏపిలగుంటకు చెందిన శ్రీనివాసులు వ్యక్తిగత పని నిమిత్తం కారులో సీతారామపురం వస్తుండగా కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో కారు దెబ్బతినగా శ్రీనివాసులు సురక్షితంగా బయటపడ్డాడు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

సంపద తయారీ కేంద్రం పరిశీలన



సంగం: సంగంలోని చెత్త నుంచి సంపద కేంద్రాన్ని డీపీఓ సుస్మితారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 2 నాటికి జిల్లాలో 517 చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆమె వెంట ఇన్‌చార్జి ఎంపీడీఓ అప్పాజీ ఉన్నారు.

బెడిసికొట్టిన తమ్ముళ్ల ప్లాన్

ఆత్మకూరు: బొగ్గేరు నుంచి ఇసుక అక్రమంగా రవాణా చేసేందుకు ఆత్మకూరుకు చెందిన తెలుగు తమ్ముళ్లు వేసిన ప్లాన్ తొలి రోజే బెడిసికొట్టింది. నెల్లూరుపాళేనికి చెందిన ఇద్దరు, బోయలచిరివెళ్లకు చెందిన మరో ఇద్దరు టీడీపీ యువనాయకులు ఇసుక అక్రమ రవాణాకు ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఇందుకోసం నెల్లూరుపాళేనికి చెందిన నాయకుడు ఓ జేసీబీ, రెండు ట్రాక్టర్లను సైతం కొనుగోలు చేశారు. ఆత్మకూరు మండలం బోయలచిరివెళ్ల సమీపంలోని బొగ్గేరు నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలించి రాజవోలు సమీపంలోని అటవీ మార్గంలో డంప్ చేశారు. దూర ప్రాంతాలకు తరలించేందుకు మంగళవారం సాయంత్రం రెండు టిప్పర్లలో లోడ్ చేశారు. బుధవారం వేకువజామున తరలిస్తుండగా పలువురు ఫోన్లు చేయడంతో జిల్లా సెబ్ అధికారులు నెల్లూరుపాళెం వద్ద పట్టుకుని పోలీసులకు అప్పగించారు. తొలి రోజే ప్లాన్ బెడిసికొట్టడంతో నాయకులు ఎక్కడివారు అక్కడ గప్‌చిప్‌గా ఉండిపోయారు.



వరికుంటపాడు: ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



బిట్రగుంట: ఆర్‌ఎస్సార్ కళాశాలలో..



కావలి: నలంద స్కూల్‌లో..



అల్లూరు: ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



ఆత్మకూరురూరల్: జిల్లా, మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

గురువులు సమాజ నిర్దేశకులు

కావలి: గురువులు సమాజ నిర్దేశకులు అని నలంద విద్యాసంస్థల అధినేత ఎండీ మజాహర్ పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని వెంగళరావునగర్‌లో ఉన్న నలంద ఈ-టెక్నో హైస్కూల్‌లో ప్రిన్సిపల్ ఫరీదా ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించి కేక్ కట్ చేసి పంచారు.ఈ సందర్భంగా మజాహర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ తెలుగువారు కావడం తెలుగుజాతికి గర్వకారణమన్నారు. నలంద విద్యాసంస్థల డైరెక్టర్లు ఎండీ వసీం, వహీమ్ పాల్గొన్నారు.

బిట్రగుంట: కడనూతలలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ఈసీఈ విభాగం, ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు.సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పించి సీనియర్ అధ్యాపకులైన ప్రిన్సిపల్ పీవీఎస్‌రెడ్డి, బీ రవీంద్రారెడ్డి, తెట్టు ఎస్టీ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తిరుపతిస్వామిని సత్కరించారు. కళాశాల డైరెక్టర్ కే రాజారెడ్డి, ఏఓ ఆర్వీ రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అల్లూరు: మండల విద్యావనరుల కేంద్రంలో సర్వేపల్లి చిత్రపటానికి ఎంఈఓ రవీంద్రనాథ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయులు కే ప్రభాకర్‌రావు, టీ పద్మావతి, ఎం జనార్దనయ్య, కే రజని, పీ హైమావతిని శాలువాలతో సత్కరించారు.

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు నివాళులర్పించారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. పట్టణంలోని వెస్ట్‌పాఠశాలలో ఉపాధ్యాయుడు సీహెచ్ ఈశ్వర్‌రెడ్డి, ఆదిఆంధ్ర పాఠశాలలో హెచ్ఎం నాగేంద్ర, ఉపాధ్యాయిని మాలకొండమ్మను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని రవితేజ కల్యాణ మండపంలో అపస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అపస్మా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాజీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కుమారుడు పర్వతరెడ్డి రాణా ప్రమోద్ ముఖ్యఅతిథులుగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం నేతాజీ సుబ్బారెడ్డిని అపస్మా సభ్యులు సన్మానించారు.

చేజర్ల: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు చేజర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల విద్యావనరుల కేంద్రంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సాధిక్, వై సుజాత, ఎం వెంకటరావు, జీ సుమతి, ఎస్ మహేశ్వరరెడ్డి, పీవీ బాలసుబ్రహ్మణ్యంను సత్కరించారు. ఎంఈఓ-2 మస్తానయ్య, మాజీ ఎంపీపీ రావి పెంచలరెడ్డి, నాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి, ఎంపీడీఓ విజయలలిత, చేజర్ల కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పీ పుల్లయ్య పాల్గొన్నారు.

మర్రిపాడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపల్ లక్ష్మీ దేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు.

సంగం: సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బుజ్జయ్య ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను నేటి తరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం విఠపును ఘనంగా సన్మానించారు. విద్యా కమిటీ చైర్మన్ మంచికలపాటి మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తరుణవాయి ఉన్నత పాఠశాలలో హెచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

అనుమసముద్రంపేట: మండల విద్యావనరుల కేంద్రం, ఆదర్శ పాఠశాలలో హెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఎంఈఓ-2 సాయి, హెడ్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.

సోమశిల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిలకలమర్రి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సురేష్ ఆధ్వర్యంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించారు.

ఆత్మకూరురూరల్: మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గంగాధర్ ఖాదర్‌బాషా, అజాజ్, బండారు వెంకటేశ్వర్లు, వైజీ శివరామిరెడ్డి, మండల ఉత్తమ ఉపాధ్యాయులు మనోరమ, అనురాధ, విజయలక్ష్మి, వాసుదేవ, హజరత్‌రెడ్డి, నాగేంద్ర, స్నేహకుమార్, తదితరులను ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్, ఎంఈఓ-2 కొల్లి చలపతి ఘనంగా సన్మానించారు. యూటీఎఫ్, ఏపీటీఎఫ్, ఆపస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శివకుమార్, రామిరెడ్డి వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్, ఇందూరు చంద్రమోహన్‌రెడ్డి, మురళీకృష్ణ, చేరెడ్డి నరేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి: స్థానిక స్త్రీశక్తి భవనంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులు బీ రామాంజనేయులు, రమణయ్య, ఎస్ ప్రశాంతకుమారి, ఎల్‌సీ విజయకుమార్, షేక్ సబియాసుల్తాన్ బేగం, షేక్ జమీర్‌అహ్మద్, కేసీ మాలకొండయ్య, కేవీ రమణయ్యను సన్మానించారు. ఎంఈఓ తోట శ్రీనివాసులు, టీడీపీ నేత పీ చెంచలబాబుయాదవ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మేకపాటి మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో సర్వేపల్లి చిత్రపటానికి అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులు మంజుల (బుక్కాపురం), జీ వెంకటప్రసాద్ (వింజమూరు బీసీ), కే లక్ష్మీలావణ్య (చంద్రపడియ), ఆర్ వెంకటేశ్వర్లు (బుక్కాపురం మెయిన్), జేసీ శైలజ (వింజమూరు పాతూరు)ను ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ సురేష్ బాబు సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

జలదంకి: మండల విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ-1 శ్రీధర్, ఎంఈఓ-2 నాగేశ్వరరావు, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్యను ఉపాధ్యాయులు, సీఆర్పీలు పూలమాలలతో సత్కరించారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.

సీతారామపురం: మండల పరిషత్ కార్యాలయంలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు అంజాద్‌బాషా, బాలిరెడ్డి, వెంకటేశ్వర్లు, మహేష్, జరీనాబేగంను సత్కరించారు. సర్పంచ్ కొడవటికంటి భాగ్యకుమారి, ఎంఈఓ మస్తాన్‌వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: స్థానిక స్త్రీశక్తి భవనంలో సర్వేపల్లి చిత్రపటానికి ఎంఈఓలు షౌద్దీన్, రమణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంపీడీఓ మల్లికార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఏఎస్‌పేట ఆదర్శ పాఠశాలలో..



సీతారామపురంలో..



ఉదయగిరిలో..



జలదంకిలో ఎంఈఓ శ్రీధర్‌కు సత్కారం



సోమశిల: సర్వేపల్లి చిత్రపటానికి నివాళి



సంగం: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు



ఆత్మకూరు: ఆదిఆంధ్ర పాఠశాలలో..



ఆత్మకూరు: అపస్మా ఆధ్వర్యంలో..



చేజర్ల: ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



మర్రిపాడులో..







జిల్లా ఉత్తమ ఉపాధ్యా అవార్డులు అందుకున్న, చెంచయ్య (అల్లూరు జెడ్పీహెచ్ఎస్),గంగాధరం (ఆత్మకూరు వెస్ట్ పాఠశాల) ,వెంకటరెడ్డి (గాంధీజనసంఘం), సీహెచ్ వెంకటేశ్వర్లు(సంగం మండలం మర్రిపాడు), కే రంగనాయకులు(బ్రాహ్మణపల్లి బీసీ పాఠశాల)

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

కలిగిరి: విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ అదాలత్ కమిటీ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి శ్రీనివాసఆంజనేయమూర్తి తెలిపారు. కలిగిరిలోని ఆవుల రమణారెడ్డి కల్యాణ మండపంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను గురువారం నిర్వహించారు. కలిగిరి సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తమ సమస్యలను రాతపూర్వకంగా తెలియజేశారు. స్పందించిన అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ట్రాన్స్‌కో ఆపరేషన్ ఈఈ బెనర్జీ, ఏడీఏ కృష్ణమోహన్, ఏఈ దినేష్‌కుమార్, అదాలత్ సభ్యులు రామమోహన్‌రావు, అంజనీకుమార్, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత వాతావరణంలో చవితి వేడుకలు

బిట్రగుంట: 'వినాయక చవితి వేడుకల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి. గ్రామ పెద్దలతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేసుకుని ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేలా అవగాహన కలిగించాలి' అని ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశించారు. గురువారం ఆయన కావలి నియోజకవర్గంలోని బిట్రగుంట, దగదర్తి పోలీస్‌స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ల పరిధిలోని భౌగోళిక స్థితిగతులు, సరిహద్దులు, నేరాలు, రికవరీల శాతం, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చేపడుతున్న చర్యలు తదితర అంశాల గురించి ఆరాతీశారు. స్టేషన్ రికార్డులు, జనరల్ డైయిరీ, రిసెప్షన్, సెంట్రీ విధులకు సంబంధించిన రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 14వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్పీ వెంకట కావలి డీఎస్పీ వెంకటరమణ, సిబ్బంది ఉన్నారు.



బిట్రగుంట పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో సమీక్షిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

ఉదయగిరి: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించేలా, వారికి తగిన అవగాహన కల్పిస్తూ సన్నద్ధం చేయాలని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి క్షేత్రసాయి వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ఉదయగిరి నియోజకవర్గంలోని వ్యవసాయ ఉద్యాన, సెరీకల్చర్ అసిస్టెంట్లకు ఉదయగిరి, వింజమూరులోని ఏడీఏ కార్యాలయాల్లో గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచామని తెలిపారు. గతంలో ఆర్బీకేల్లో ఎరువులు లభ్యమయ్యేవని, ప్రస్తుతం సొసైటీల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం లెక్కల ప్రకారం జిల్లాలో 1.14 లక్షల ఉద్యాన తోటలు ఉన్నాయని, రికార్డుల్లో 58 వేల ఎకరాలు మాత్రమే నమోదై ఉన్నాయన్నారు. ఉద్యాన సిబ్బంది క్షేత్రస్థాయిలో తోటలను పరిశీలించి రికార్డుల్లో నమోదుచేయాలన్నారు. ఇన్‌చార్జి డ్వామా పీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం పండ్లతోటలను ప్రోత్సహించేందుకు రాయితీపై డ్రిప్ పరికరాలు అందజేస్తోందని తెలిపారు. డీఆర్సీ ఏడీ లక్ష్మీమాధవి, ఏడీఏలు నర్సోజీరావు, శేషగిరి, రామిరెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

నేడు సొందల్‌మాలి

అనుమసముద్రంపేట: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏఎస్‌పేటలోని హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాలో హబీబాఖతూన్(దొరసానమ్మ) అమ్మాజీకి సొందల్‌మాలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నారు. దర్గాలోని అమ్మాజీ సమాధికి గంధ లేపనం చేసేందుకు శుక్రవారం రాత్రి మహిళలు అధిక సంఖ్యలో తరలిరానుండడంతో దర్గా కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

వరద బాధితులకు విరాళం

ఆత్మకూరురూరల్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆత్మకూరు సీపీఎం నాయకులు బుధ, గురువారాల్లో విరాళాలను సేకరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్‌కు విరాళాల ద్వారా సేకరించిన మొత్తం రూ.25 వేలును గురువారం అందజేశారు. పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు,కౌలు రైతు సంఘ నేత లక్ష్మీపతి, లక్ష్మమ్మ, రమణమ్మ పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

వరికుంటపాడు: కేంద్ర ప్రభుత్వ అందజేసే నేషనల్ మీన్స్‌కమ్ స్కాలర్‌షిప్ పరీక్షకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ షావుద్దీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50లక్షల లోపు కలిగిన వారు అర్హులని చెప్పారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.50 వంతున పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 8న పరీక్ష ఉంటుందని తెలిపారు.

అధ్యాపకుడు కొట్టాడని ఫిర్యాదు

మర్రిపాడు: తమ కుమార్తెను అధ్యాపకుడు కొట్టాడని ప్రిన్సిపల్‌కు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. వారి వివరాల మేరకు.. బుటికెర్లపాడుకు చెందిన శాంతి అనే విద్యార్థిని నందవరంలోని ఏపీ మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతోంది. బుధవారం తనను కెమిస్ట్రీ అధ్యాపకుడు పవన్ పరీక్ష ప్యాడ్‌తో కొట్టాడని తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో వారు గురువారం ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై విచారణ చేపడుతున్నట్లు ఎంఈఓ-2 ధనలక్ష్మి తెలిపారు.

బాలికతో వృద్ధుడి అసభ్య ప్రవర్తన

అల్లూరు: తొమ్మిదేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన ఓ వృద్ధుడిపై అల్లూరు పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. గురువారం ఎస్సై కిశోర్‌బాబు వివరాలు వెల్లడించారు. అల్లూరుకు చెందిన ఓ బాలిక గత నెల 31న ఆర్డీఆర్ కాలనీలో జరిగిన వివాహానికి వెళ్లింది. బాలికతో తాత వరుసయ్యే గోళ్ల దేవదాసు అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడని పోలీసులకు ఫిర్యాదు అందగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పొలాల్లో మృతదేహం

మర్రిపాడు: ఇంటి నుంచి అదృశ్యమైన వ్యక్తి చనిపోయాడు. అతని మృతదేహాన్ని డీసీపల్లి సమీపంలో ఏఎంఆర్ గార్డెన్ పొలాల్లో గురువారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉంది. దుస్తుల ఆధారంగా డీసీపల్లికి చెందిన మైలు వెంకటేశ్వర్లు (48)గా బంధువులు గుర్తించారు. నెలరోజులుగా కనిపించడం లేదని వారు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

946 పొగాకు బేళ్ల విక్రయం

మర్రిపాడు: డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో గురువారం 946 బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి జీ రాజశేఖర్ తెలిపారు. వేలానికి 1147 బేళ్లు రాగా 201 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించినట్లు తెలిపారు. వేలంలో కిలో పొగాకు గరిష్టంగా రూ.358, కనిష్టంగా రూ.181, సగటున రూ.261.90 ధర పలికిందని వివరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

B.P.T, B.Sc. MLT, DMLT, Med. Imaging, Anaesthesia, DRGA (RADIOGRAPHY), Cardio, Dialysis - Eligi : Inter Bi.P.C / Voc. MLT / DMLT / Any group. MGT Quota Seats - ASIAN - VJA. Ph : 76800 65835 [V- 2679]

DIRECT FINAL YEAR

ఒకే సం॥లో కోర్సులు,10th,Inter,MPC, Bi.PC, MEC, CEC (EM & TM) రెగ్యులర్‌తో సమానం ఓపెన్ డిగ్రీ సౌకర్యం-వారాహి స్టడీ సెంటర్ - RTC బస్టాండ్ దగ్గర - నెల్లూరు. 90009 07192. [NA-640]

Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-2285]

REAL ESTATE

FLAT FOR SALE

నెల్లూరు - ముత్తుకూరు రోడ్డు, పార్థసారథి నగర్ లో తూర్పు ఫేసింగ్, ఫుల్ ఉడ్‌వర్క్ గల 2 BHK Flat (1100 Sft) అన్ని వసతులతో అమ్మబడును. సెల్ : 91002 95397. [NA-23703]

PLOT FOR SALE

Srihari Nagar, West Facing. 36 ankanams Plot For Sale, 300 ankanam 12000 Sq. feet. Ware House, Wood Complex, Nellore for sale. 98482 67839. [NA-7]

నెల్లూరు, ధనలక్ష్మీపురం, వెంకటాచలం, మనుబోలు హైవే, గూడూరు, ఆత్మకూరు, బుచ్చి బాంబే హైవే ఆనుకొని తక్కువ ధరకే నుడా ప్లాట్స్. బ్యాంక్ లోన్ Spot Reg. 9121459131, 9705764614. [NA-23702]

WANTED

Wanted Male and Female work for MNC company Qul 10th to degree sal 15k to 25k Cont: 9030612463 (Work from Home available) [G-9027]

Wanted Immediately Telugu, Hindi, English Typists. Salary: 10,000-15000. Contact: Nalanda Olympiad School,Near Manasa Theatre, Kavali. Cell : 99498 49758 [NA-6578]

Wanted Tally Accountant (Male). 2 to 4 years exp with computer knowledge. Sri Durga Foods. NLR. Con & Whats app Resume: 83093 22856, 70137 87779. [NA-5427]

Wanted Wardens and Tutors. Attractive Salary + Free Accomidation. Further Details Contact : 89858 50824, 96524 24543. [NA-11101]

Experienced Marketing Executives for Car Loans, Salary + Incentives, Nellore Location, Contact Cell : 9030 100 111. [T-2281]

ఆఫీసులో పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. వివరములకు సంప్రదించండి: 99481 59688. [NA-5425]

ఆంధ్ర కుట్టు మిషన్స్ కంపెనీ Trunk Road, Nellore. Male, Females Wanted. 8000 to 10000 Salary. ఆంధ్ర కుట్టు మిషన్స్. Opp. R.S. Brothers, Nellore. Cell : 99494 03526. [N-1237181]

మా పాఠశాలలో 8, 9, 10 తరగతులకు బయాలజీ, తెలుగు సబ్జెక్టులు బోధించుటకు టీచర్లు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 88858 05673. [NA-6581]

Wanted Sales Girl : వేదాయపాలెం JOCKEY షోరూమ్ నందు అనుభవం కలిగిన సేల్‌గర్ల్స్ కావలెను.జీతం:12,000/-. వివరములకు సంప్రదించండి: 98857 57571. [NA-23717]

గూడూరు టౌన్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు అనుభవం ఉన్న సెక్యూరిటీ ASO (18500) & గార్డ్స్ (16500) కావలెను. 12Hrs డ్యూటీ, PF, ESI కలదు.ఫ్రీ రూం+ Subsidy Food. 95502 14234. [NA-23716]

మీ ఇంటివద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి న్యూ రికార్డ్స్ రాయటం స్త్రీ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం 12,000/-. ఫోన్: 70756 56208 [V- 6557]

గుడూరు బ్రహ్మన కోట దగ్గరలో కొక్కుపాడు గ్రామ శివాలయం పూజారి గారికి వంట చేయుటకు మగ బ్రహ్మణ వంట మనిషి కావలెను. జీ॥ 7వేలు+భోజనం, వసతి. ✆ 82970 73429. [O-190029]

కన్సల్టెన్సీ కాదు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD. 8317512135. [HA-98358]

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం .జీతం 20K.ఫోన్: 8977639662, 8977639663 [H-796273]

నెల్లూరు టౌన్‌లో ఇన్నోవా కారు నడుపుటకు మంచి అనుభవము ఉన్న డ్రైవర్ వెంటనే కావలెను. సంప్ర: 7661000100, 7661000200 [HA-593]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.